# ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## -బీఆరెస్ నాయకుడు చెల్మెడ లక్ష్మీ నరసింహా రావు



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 10:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ మండలం నుకలమర్రి గ్రామంలో జిల్లా వికాస తరంగిణి, చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థలు కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మీ నరసింహా రావుతో పాటు ఎంపిపి బండ మల్లేశం, సర్పంచ్ పెంద్యాల తిరుపతి, సెస్ డైరెక్టర్ దేవరాజం, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు ఎస తిరుపతి, మండల అధ్యక్షుడు గోస్కుల రవి, ఎఎంసి డైరెక్టర్ శంకర్, నాయకులు ఇరియ నాయక్, పరశరాములు, అంజయ్య హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చల్మెడ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోగాల బారిన పడే అవకాశం ఎక్కువ ఉంటుందని, గ్రామస్తులు ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. 30ఏండ్ల పైబడిన వారు ఏడాదికి ఒకసారి రక్త, మూత్ర పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడే అనుకున్నది సాధించగలుగుతాడని, ప్రజలందరి కళ్ళలో ఆనందం చూడలన్నదే చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థల ప్రధాన లక్ష్యమని అన్నారు.

# సీఎం కేసీఆర్ నమ్మకాన్ని నిలబెడదాం : బోయినపల్లి వినోద్‌కుమార్

సిద్దిపేట, అక్టోబర్ 10 : హుస్నాబాద్ నియోజకవర్గంపై సీఎం కేసీఆర్‌కు ఎనలేని నమ్మకం ఉన్నదని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై ఉన్నదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్(ఃనీతినిజీజూజీశ్రీశ్రీఎ ఎతినినీటనబీఎజీతీ) అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 15వ తేదీన హుస్నాబాద్‌లో నిర్వహిస్తున్న సభా ఏర్పాట్లను మంత్రి హరీశ్‌రావు, స్థానిక ఎమ్మెల్యే సతీశ్ బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ..ఇక్కడి ప్రజల ఆశీర్వాదం గొప్పదని భావించిన కేసీఆర్ మూడోసారి కూడా ఇక్కడే ఆశీర్వాద సభ నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

లక్ష మందితో హుస్నాబాద్‌లో సభను నిర్వహించి సీఎం కేసీఆర్‌కు ప్రజల ఆశీర్వాదం అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ పట్టుదలతో హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని, మరింత అభివృద్ధి జరగాలంటే అక్కడి సీఎం కేసీఆర్, మంత్రిగా హరీశ్‌రావు, ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్ ఉంటేనే సాధ్యమవుతుందన్నారు. ప్రజాఆశీంర్వాద సభను అనుకున్నదానికంటే ఎక్కువ జయప్రదం చేసి సీఎం కేసీఆర్‌కు ఆత్మవిశ్వాసాన్ని పెంచాలని, ఇందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, సిద్దిపేట జడ్పీ వైస్‌చైర్మన్ రాజిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఎంపీపీలు లకావత్ మానస, మాలోతు లక్ష్మి, కొత్త వినీత, అనిత, స్వప్న, ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీలు భూక్య మంగ, గీకురు రవీందర్, వంగ రవీందర్, మార్కెట్ చైర్‌పర్సన్ ఎడబోయిన రజనీతిరుపతిరెడ్డి, ఎన్‌ఎల్‌సీఎఫ్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, నాయకులు దేవేందర్‌రావు, వంగ వెంకట్రాంరెడ్డి, ఎండీ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులు చూపిన దారిలో ప్రతి ఒక్కరూ నడవాలి : ఎమ్మెల్యే యాదయ్య



హైదరాబాద్, అక్టోబర్ 10:మహనీయులు చూపిన దారి అనుసరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని రేఘడిగణపూర్ గ్రామంలో మంగళవారం భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాం విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలె ముఖ్య అతిథిగా హాజరై ఎంపీపీ విజయలక్ష్మి, సర్పంచ్ నర్సింహులుతో కలిసి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ దేశానికి దశ, దిశ నిర్దేశం చేశారని, చిన్న రాష్ట్రాల సాధనలో ఆయన పాత్ర కీలకమన్నారు. నేను మీమధ్యలో ఎమ్మెల్యేగా నిలబడడానికి అంబేద్కర్ పెట్టిన భిక్షే కారణమన్నారు. ప్రపంచంలోని దేశాల్లో పవర్‌ఫుల్ రాజ్యాంగం మనదే అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాస్తే, బాబు జగ్జీవన్ రాం రిజర్వేషన్లు పటిష్టం చేసి అందరికీ సమాన హక్కుల సాధకు ఎనలేని కృషి చేశారన్నారు.

సమాజ పరివర్తన కోసం శ్రమించిన మహనీయుల బాటలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. అంబేదర్ వ్యక్తి కాదని సమాజానికి ఓ శక్తి అన్నారు. బాబాసాహెబ్ అంబేదర్, బాబు జగ్జీవన్ రాం దళితుల అభ్యున్నతికే కాకుండా, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పని చేసిన మహనీయులు అనిన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి చైర్మన్ పులుమామిడి నారాయణ, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, ఎంపీటీసీ సున్నపు వసంతం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, రైతు బంధు సమితి కౌకుంట్ల అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, వెంకటయ్య, వెంకటేశం గుప్తా, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే నాపై తప్పుడు కేసులు : మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్‌నగర్, అక్టోబర్ 10: ఎన్నటికైనా న్యాయం, ధర్మం గెలుస్తుందని ఈ తీర్పు ద్వారా వెల్లడైందని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్(ఓతినితిబబివతీ ాతీతినితిలజీబ ఉనీబీట )అన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక చెల్లదని దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు మంగళవారం కొట్టేసింది. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సందడి నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున మంత్రి ఇంటికి చేరుకుని పటాకులు పేల్చి మిఠాయిలు తినిపించుకుని సంబురాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. జిల్లాలోని ప్రధాన పార్టీలకు చెందిన ఇద్దరు నాయకులు వారి అస్తిత్వం కనుమరుగవుతుందని కుట్ర చేసి బీసీల ద్వారానే బీసీ మంత్రి నైనా నాపై కేసు వేయించారని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజల హృదయాలను గెలిచి ఓట్లు సాధించి విజయం కైవసం చేసుకోవాలి. కానీ, ఇలా అక్రమంగా కోర్టు కేసుల ద్వారా తప్పుడు మార్గంలో గెలుపు కోసం ప్రయత్నించడం దుర్మార్గం. కనీసం తాగు, సాగు నీళు ఇవ్వని వారిని ప్రజలు చీదరించుకున్నారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో అన్ని సమస్యలు తీరాయి.

మహబూబ్‌నగర్ గతంలో ఊహించని విధంగా అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక పోతున్నారు. ఒకప్పుడు వెనకబడిన జిల్లా ఇప్పుడు అభివృద్ధిలో దూసుకుపోతుంటే ఓర్వలేక ఆ ఇద్దరు ప్రధాన పార్టీలో ప్రతిపక్ష నేతలు కుట్రతో కేసు వేయించారని మండిపడ్డారు. బలహీన వర్గాలకు చెందిన నాలాంటి నేతలు ప్రజలకు మంచి చేసి పేరు తెచ్చుకుంటే ఓర్వలేక కొందరు కేసుల పేరుతో దుష్ప్రచారం చేస్తూనే ఉన్నారు.

గత ఐదేళ్లుగా కేసుల పేరిట సోషల్ మీడియాలోనూ దుష్ప్రచారం చేస్తూనే ఉన్నారు. జోగులాంబ అమ్మవారు, మన్యం కొండ స్వామి వాటి అశీస్సులు మాపై ఉన్నాయి. తప్పుడు ఆరోపణలు, తప్పుడు కేసులు ఎక్కువ రోజులు నిలబడవని తేటతెల్లమైందన్నారు. నాపై కుట్రలు చేసిన వారి పేర్లను ఆధారాలతో సహా వెల్లడిస్తా. వారు తప్పనిసరిగా జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు.

# కౌన్సిలర్ గోలి మహేష్ కుటుంబ సభ్యులకు చెల్మెడ ఓదార్పు



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 10:(నేటనిజం ప్రతినిధి): వేములవాడ పట్టణం లోని 27వ వార్డ్ కౌన్సిలర్ గోలి మహేష్ తండ్రి గోలి శంకరయ్య మంగళవారం ఉదయం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు మహేష్ ఇంటికి వెళ్లి, శంకరయ్య మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ పెద్దను కోల్పోవడం చాలా బాధాకరమని, ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఆయన వెంట రూరల్ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, సెస్ మాజీ డైరెక్టర్ రామతీర్థపు రాజు, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, ఇప్పపూల అజయ్ తదితరులు ఉన్నారు.

# గండ్ర వెంకటరమణారెడ్డికే మా ఓటు.. ముక్తకంఠంతో నినదించిన గుడాడ్‌పల్లి గ్రామస్తులు

జయశంకర్ భూపాలపల్లి.అక్టోబర్ 10: ఎన్నికలు ఏవైనా మేం బీఆర్ఎస్ వెంటే ఉంటం.. కారు గుర్తుకే మా ఓటు.. ఏ పార్టీకీ ఇక్కడ చోటు లేదు.. మా ఓటు గండ్ర వెంకటరమణారెడకే అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం గుడాడ్‌పల్లి గ్రామస్తులు స్పష్టం చేశారు.

గుడాడ్‌పల్లిలో ఇటీవల 40 డబుల్‌బెడ్‌రూ ఇండ్లను గ్రామంలోని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగా వారు గృహప్రవేశం చేశారు. కాగా మంగళవారం భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ఆయన సతీమణి గండ్ర జ్యోతిని గ్రామస్తులు గ్రామానికి ఆహ్వానించి కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న గండ్ర దంపతులకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికి పిలిచి బొట్టు పెట్టి శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఉడుత లక్ష్మీఐలయ్య యాదవ్ అధ్యక్షతన కృతజ్ఞత సభ ఏర్పాటు చేసి గ్రామస్తులమంతా మీ వెంటే ఉంటామని గండ్ర వెంకటరమణారెడ్డికి హామీ ఇచ్చారు. ఆది నుంచి మా గ్రామం బీఆర్ఎస్ వెంటే ఉన్నదని, ఇప్పుడు కూడా మీ వెంటే ఉంటామని నినాదాలు చేస్తూ స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఇదే గ్రామానికి చెందిన జడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు దంపతులు, గ్రామ సర్పంచ్ ఉడుత లక్ష్మి ఐలయ్య యాదవ్ దంపతులు గండ్ర రమణారెడ్డి, జ్యోతిలకు తిలకం దిద్ది బట్టలు పెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం



సంగారెడ్డి, అక్టోబర్ 10 (నేటినిజం ప్రతినిధి): మంగళవారం రోజు విద్యుత్ శాఖ లో తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర నాయకులు బీసి రెడ్డి, మనోరంజన్ రెడ్డి, తాజోద్దీన్ బాబా మరియు ఎస్.ఇ మాధవరెడ్డి ఆద్యర్యం లో జరిగింది. ఇట్టి కార్యక్రమములో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా సంజీవరావు ను, కార్యదర్శిగా సిద్దరాజు ను, కోశాధికారిగా రాజేశ్వర స్వామి లను ఎన్నుకోవడం జరిగిందని తెలియచేసారు. నూతనంగా ఎన్నుకున్న వారికి శుభాకాంక్షలు తెలిపి తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్ల అసోసియేషన్ తరపున వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు సంబంధించిన సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

# కరాటే మాస్టర్ పుల్లూరి శ్రీనివాస్ కు ఆత్మీయ సద్భావన స్ఫూర్తి అవార్డు



కరీంనగర్, అక్టోబర్ 10:(నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఒకినావా కరాటే మాస్టర్ పుల్లూరి శ్రీనివాస్ఆత్మీయ సద్భావన స్ఫూర్తి అవార్డు అందుకున్నారు. సద్భావనఫోరం 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఫిలింభవన్లో కార్పొరేటర్ దిండిగాల మహేష్ తో పాటు సద్భావనఫోరం అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్ కుమార్, మహమ్మద్ మాజిద్ అలీ చేతుల మీదుగా శ్రీనివాస్ అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శివాని విద్యాసంస్థల సలహాదారు వంగపల్లి సతీష్ కుమార్, ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్రసభ్యుడు వంగపల్లి రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో కాంగ్రెస్ యువజన విభాగానికి బిగ్ షాక్.. కారెక్కిన నాయకులు

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 10: ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ యువజన విభాగానికి బిగ్ షాక్ తగిలింది. మోటకొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు చామల ఉదయ్ చందర్ రెడ్డి.. బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. చాడ గ్రామానికి చెందిన మోకు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కూరేళ్ల నరేశ్ గౌడ్‌తో పాటు జిల్లాకు చెందిన కాంగ్రెస్ యువజన నాయకులు కారెక్కారు. వీరందరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరికలు ఆలేరు ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డి సమక్షంలో జరిగాయి.

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తామని ఉదయ్ చందర్, కూరేళ్ల నరేశ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్లు కూడా దక్కనివ్వమని తేల్చిచెప్పారు. కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయమని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలి - అదనపు కలెక్టర్ చంద్రశేఖర్




సంగారెడ్డి, అక్టోబర్ 10 (నేటినిజం ప్రతినిధి): ఎన్నికల షెడ్యూలు రాగానే ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని, అందరూ ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి పని చేయాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో కిరాణా, కూరగాయలు, స్టేషనరీ, టెంట్ హౌస్, క్యాటరింగ్, లైటింగ్, సౌండ్ సిస్టం, ఫ్లెక్సీ తయారీ మరియు ప్రింటింగ్ ప్రెస్, ట్రావెలింగ్ ఏజెన్సీ ల యజమానులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలిటికల్ పార్టీలు నిర్వహించే పలు కార్యక్రమాలకు సంబంధించి దుకాణం నుండి ఏది బయటకు వెళ్లినా బిల్ తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. నగదు పై నియంత్రణ ఉందని, 50 వేల రూపాయలకు మించితే తప్పనిసరిగా ఆ డబ్బుకు సంబంధించిన రసీదు ఉండాలని తెలిపారు. ప్రచార కర పత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ప్రింట్ చేసినప్పుడు వాటిపై ఫర్మ్ పేరు, ప్రింటర్ పేరు, ఫోన్ నెంబర్ ఉండాలని స్పష్టం చేశారు. ప్రింటింగ్ కు సంబంధించిన పూర్తి వివరాలతో రిజిస్టర్లు నిర్వహించాలని సూచించారు.రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో భాగంగా వినియోగించే వస్తువులకు రేట్ కార్డు నిర్ణయించాల్సి ఉందన్నారు. ఆయా వస్తువుల రేట్లను నిర్ణయించడానికి రీజనబుల్ రేట్లు అందజేయాలని కోరారు. ఆయా షాపుల లెటర్ హెడ్ పై ఆయా రేట్లు వ్రాసి సంతకం చేసి ఈరోజు(మంగళవారం) సాయంత్రంలోగా సంగారెడ్డి మునిసిపల్ కమిషనర్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అశోక్, డిఆర్ఓ నగేష్, కార్మిక శాఖ సహాయ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ సుజాత,జిల్లా తూనికలు కొలతల అధికారి,ఎన్నికల విభాగపు సూపరింటెంట్ దశరథ్, వివిధ షాపుల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిని అభివృద్ధిలో మాడల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం : మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, అక్టోబర్ 10:దేశంలోనే మాడల్ జిల్లాగా వనపర్తిని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం పాతపల్లి సమీపంలోని చింతలకుంట ఆంజనేయస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి పూజలు చేశారు.

అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలని అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో ఆశీర్వదించారు.

వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై రూపొందించిన డాక్యుమెంటరీని కార్యకర్తల మధ్య కూర్చొని మంత్రి వీక్షించారు. అనంతరం ఆలయ ఆవరణలో బీఆర్ఎస్ శ్రేణుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో మహాయజ్ఞంలా ఇప్పటికే అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తే.. ఎన్నికల్లో విజయం సాధించడం సులభమన్నారు. నియోజకవర్గంలో 70 వేల సభ్యత్వాలు బీఆర్ఎస్‌కు ఉన్నాయని తెలిపారు.

# జిల్లాలో పత్తి కొనుగోళ్ళు సాఫీగా జరగాలి - అదనపు కలెక్టర్ మాధురి




సంగారెడ్డి, అక్టోబర్ 10 (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పత్తి కొనుగోళ్ళు సాఫీగా జరిగేలా సహకరించాలని అదనపు కలెక్టర్ మాధురి జిన్నింగ్ మిల్లుల యజమానులను కోరారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో పత్తి కొనుగోళ్లపై ఆయా శాఖలు చేపట్టాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023-24 సం. వానాకాలం జిల్లాలో 3,58,690 ఎకరాలలో రైతులు పత్తి పంట వేసారని, సుమారు 2.51 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి వచ్చే అవకాశం ఉన్నట్టు అంచనా గలదని తెలిపారు. పత్తి నిల్వకు జిల్లాలో 37 గోడౌన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. బయోమెట్రిక్ డాటా బేస్ తోనే సిసిఐ కొనుగోలు చేస్తుందన్నారు. రైతు పట్టా పాస్ బుక్ తో ఆదార్ లింక్ ఉండాలని, బాగా ఆరిన, తేమశాతం తక్కువగా ఉంటే ఎక్కువ ఎం ఎస్ పి లభిస్తుందని రైతులకు అవగాహన కల్పించాలని, జిన్నింగ్ మిల్లుల యజమానులకు వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. 8 శాతం లోపు తేమ గల పత్తికి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.7,020/- గా లభిస్తుంది తెలిపారు. ఆయా అధికారులు తమ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. జిన్నింగ్ మిల్లుల యజమానులు పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఎక్యుప్మెంట్ ను ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా రైతులకు తాగునీరు, టాయిలెట్స్, తదితర కనీస సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు కలుగకుండా సజావుగా కొనుగోళ్లకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి మొహమ్మద్ రియాజ్, వ్యవసాయ శాఖ జెడి నరసింహారావు, ఆర్ టి ఏ, లీగల్ మెట్రాలజీ, అగ్నిమాపక, పోలీస్, సి సి ఐ అధికారులు, మార్కెట్ కమిటీ సెక్రటరీలు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.